# "కాగితం పువ్వులు"

టి. కమల



శాంతమ్మ వెంగు దోపుకొని పచ్చడి గిన్నె చేత పట్టుకొని వంట గది నుంచి డైనింగ్ హాలులోకి ప్రవేశించింది. వరుసగా వినయంగా నిటారుగా కూర్చున్న తన పంచపాండవుల్లాంటి ఐదుగురు కొడుకులను తనివితీరా ఒక్కసారి చూసుకొంది. అందరి కంచాల్లో పచ్చడి వడ్డించి వంటగదిలోకి వెళ్ళింది.

పెద్ద కోడలు శారద కూరగిన్నె తీసుకుంది. ఇంతలో శాంతమ్మ రెండో కొడుకు రాజా వంటగదిలోకి వచ్చాడు. శారద కూర గిన్నె తీసుకుని ఇవతలకొచ్చేసింది.

రాజా ఎందుకు వచ్చాడో శాంతమ్మకు తెలుసు. అయినా ఏమన్నట్లు అతనికేసి చూసింది.

"అమ్మా.... అన్నదమ్ములం అందరం కలిశాం. ఇంటి గురించి ఏదో ఒకటి పరిష్కారం జరగాలి-ఆ విషయం నీవే కదపాలి" అంటూ విసురుగా వెళ్ళి భోజనానికి కూర్చున్నాడు శాంతమ్మకి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. పిల్లలు పసి మొగ్గలుగా ఉన్నప్పుడే చెట్టు ఎండిపోయింది. గత్యంతరం లేక చెట్టును వదిలేసి జాగ్రత్తగా మొగలనుతుంచి తన ఒడిలో వేసుకొంది ఎండకు ఎండనీయక వానకు తడవనీయక. హృదయంలో పెట్టుకొని భద్రంగా దాచి పెంచి పెద్దచేసింది. పుష్పించినవి రంగు రంగుల పువ్వులుగా ఎదిగాయి కాని ప్రయోజనం ఏమిటి? వాసన లేని పువ్వులు. అవి కాగితం పువ్వుల లాంటివి అని తెలిసినంతరువాత విలవిలలాడింది శాంతమ్మ మనసు.

"అత్తయ్యా అన్నంకోసం ఎదురు చూస్తున్నారు" అంది శారద. ఆలోచన నుంచి తేరుకుని. "ఇదిగో వస్తున్నానమ్మా" అంటూ. పళ్ళెం నిండుగా అన్నం తీసుకొచ్చింది శాంతమ్మ. అందరికి అన్నం వడ్డిస్తూ .. "ఒరేయ్, రామం చిన్నాడు ఇల్లు అమ్మాలని అంటున్నాడురా మీ

స్త్రీల నాలుక మూడు అంగుళాలే ఉంటుంది. కానీ అది ఆరు అడుగుల పొడుగున్న పురుషుణ్ణికూడా చంపగలదు.

—జపాన్ సామెత

* * *

పేదవాడైనప్పటికీ ధనవంతుడైతే చాలు: ఆ పురుషుణ్ణి వివాహమాడటానికి స్త్రీలు సిద్ధపడతారు.

—ధియో గోటిన

* * *

పురుషుణ్ణి లోబరచుకోవడమే స్త్రీలకు ఆనందదాయకమైన విషయం. అందుకే స్త్రీ జీవిత ధ్యేయం "పురుషుణ్ణి లోబరచుకోవడం".

—టాల్ స్టాయ్

* * *

స్త్రీలు పురుషులచేత వంచింపబడతారు: వారిమీద పగ తీర్చుకోవడానికే స్త్రీలు పురుషుల్ని వివాహమాడతారు

—వామనాయిర్

* * *

పురుషుడు తనకు 'భార్య ఉన్నది" అన్నాడంటే అర్థం ఏమిటి? ఒక భార్యకు "అతడు ఉన్నాడు" అన్నమాట ;

—గవార్ని

* * *

గోడలను రక్షించడమంటే. వస్తువులకు కాపలా కాయడమంటే, స్త్రీలను కాపాడుకోడం కష్టం.

—ఎలెక్సిస్

* * *

స్త్రీలు బలహీనులైతే వారికి ఆయుధమైనప్పుడు వారు మహా శక్తిమంతులౌతారు.

—డ్యు డిఫాండ్

సేకరణ ; పులిచెర్ల సాంబశివరావు

అందరి అభిప్రాయాలు ఏమిటి!" అంది సర్లి పంగా.

"ఇల్లు అమ్మవలసిన అవసరం ఇప్పుడేముందమ్మా" అని ఏ కొడుకైనా అంటాడేమో అని ఆశతో అందరి వైపు చూసింది. ఎవరి మటుకి వారు ఈ మాట వింటూనే లోలోన సంతోషించారు. డబ్బు ఎవరికి చేదు కనుక? అందరూ మౌనం అర్ధాంగీకారం అన్నట్టు వూరుకొన్నారు. ఏ ఒక్కరూ తన వైపుకి మొగ్గకపోయేసరికి శాంతమ్మ దిగాలుపడింది.

ఆరు మాసాలుగా చిన్నకొడుకు రాజా ఇల్లుఅమ్మేసివాటా పంచమని వేధిస్తున్నాడు. తనదీ అంటూ మిగిలిన ఆస్తి అల్లా అదొక్కటే. హఠాత్తుగా భర్త చనిపోగా ఎనిమిది మంది సంతానాన్ని పోషించడానికి ఎన్ని అగచాట్లు పడింది? ఆఖరికి ఒంటెడు నగలు పెట్టెడు, వెండి సామాను, వున్న పొలం అంతా అమ్మి, అందరిని మంచి హోదాలో బ్రతికే విధంగా చదివించింది. ఇప్పటికిప్పుడు ఏ కొడుక్కీ ఆరు వందలకు జీతం తక్కువ లేదు. ముగ్గురమ్మాయిల బరువు బాధ్యతలు కొడుకులమీద పడకూడదని *వాళ్ళ పెళ్ళిళ్ళు కూడా తన డబ్బుతోనే జరి*పించింది.

వున్న ఆస్తి అల్లాపోగా, ఓ ఇల్లు మాత్రం ప్రస్తుతం మిగిలింది. కొడుకులు ఉద్యోగరీత్యా వేరు వేరు వూళ్ళలో వున్నందున ఆ ఇంటిని బాడిగకు ఇచ్చేసింది. నెలకు నలభై రూపాయలు ప్రతినెల తాను ఎక్కడ వుంటె అక్కడ తన పేర వస్తుంది. ఆ డబ్బుతో తనకు ఏడాదికి రెండు చీరలు; ఏ కూతురైనా తన దగ్గరకు వచ్చినప్పుడు ఓ చీరో, రవికో పెడుతుంది. లేదా, ఏ మనవడో మనవరాలో అడిగితే చేతిలో పెట్టేందుకు వాడుకుంటుంది. ఆ ఇల్లు కాస్తా అమ్మేస్తే తనదంటూ ఏమీ వుండదని బాధపడింది.

"అమ్మా .... పులుసు వెయమ్మా .... అన్నమాటలతో, గతం నుంచి తేరుకొని, లోపలికి వెళ్ళి పులుసుగిన్నె పట్టుకొచ్చింది శాంతమ్మ. "ఇల్లు అమ్మేయాలని మీ అందరికి వుంది కాబట్టి నాది ఓ కోరిక ఉంది" అంది శాంతమ్మ శాంతంగా. ఏమిటన్నట్లు ఒక్కమారుగా అన్నదమ్ములు తల ఎత్తి అమ్మ వైపు చూశారు.

"ఈ ఇల్లు కాస్త అమ్మేస్తే నాదంటూ నాకేమీ మిగలదు. అయినా మీరందరూ వుండగా నాకెలాటి లోటూ రాదనుకోండి.నా చేతిలోనూ.కాస్తడబ్బువుంటే బాగుంటుంది. ప్రతిదానికిమిమ్మల్ని అడగడం అంటే నాకూ కష్టగావుంటుంది.గనుకఇల్లుఅమ్మగా వచ్చిన డబ్బుతో మీ ఐదుగురూ కలసి తలో వెయ్యి రూపాయలు నాకు ఇస్తే బాగుంటుంది" అంటూ చారుగిన్నె తేవడానికి లోనికి వెళ్ళిపోయింది. రాజా గయ్‌మంటూ లేచాడు.

"నీకెందుకమ్మా డబ్బు ఏం చేసుకొంటావ్? నీ అవసరాలకు మేము ఇవ్వమా! ఆ మాత్రం నమ్మకం మామీద నీకు లేదంటె నాకు చాలా ఆశ్చర్యంగా వుంది" దీనికి సమాధానం ఏం చెబుతుందోనని మిగిలిన నలుగురూ తల్లికేసి ఆత్రంగా చూశారు.

*శాంతమ్మకు సహనం చచ్చింది. ఇలా* అంది : "రాజా ........ నేను అడిగినదానికి నీకెంత ఆశ్చర్యంగా వుందో అంతకు వెయ్యిరెట్లు ఆశ్చర్యంగా వుంది. నెలకు ఆరు వందలకు మించి సంపాదిస్తున్న నీకు ఈ ఇల్లు అమ్మాలన్న ఆలోచన ఎందుకు కలిగింది? ఆ ఇల్లు అమ్మితే. నీ వాటాకు రాబోయేది ఎంత? మహా అయితే, ఐదువేలు రావచ్చు. ఈ ఐదు వేల కోసం, సంపాదనాపరుడివి నీవే నన్ను అడుగుతున్నావ్! డబ్బు కావాలని .... ఇది మాత్రం నాకు ఆశ్చర్యంగా లేదూ... ?" అంది.

పుట్టి పెరిగినప్పటి నుంచి అంత గట్టిగా *అమ్మ మాట్లాడటం విని ఎరుగని రాజా,* రామం. శంకరం, జయరాం, విశ్వం తెల్లబోయారు.

మెల్లగా పెద్దవాడు రామం కలుగచేసుకొని.

"అమ్మా....నీ ఇష్టప్రకారమే కానీయమ్మా-మేమందరం తలో వెయ్యి రూపాయలు నీకు ఇస్తాము" అన్నారు.

"శంకరం ముక్కు పుటాలెగరేస్తూ నేను మాత్రం ఇవ్వను. ఖచ్చితంగా చెప్పేశాడు. మిగిలిన నలుగురు శంకరం వైపు తిరిగి ఎందుకు ఇవ్వవూ ...? కారణం చెప్పమన్నారు.

"మి అందరిని పెద్ద డిగ్రీ కోర్సులు చదివించింది, నన్నెం చదివించింది. బోడి బియ్యే చదివించింది. అంతేగా. చదువుల కోసం మీకే ఎక్కువ ఖర్చు చేసింది. ఏమిచ్చినా మీరే ఇవ్వాలిగాని నేను మాత్రం ఇవ్వను" ఖచ్చితంగా చెప్పేశాడు శంకరం.

రామం కలుగచేసుకుని "తమ్ముడూ, నిజమే మేము కోర్సులు చదివాం, నీవు బియే మాత్రమే చదివావు. అయినా, ప్రస్తుతం నీవు ఆర్జిస్తున్నదెంతరా మా అందరికన్నా ఓ వందరూపాయలు నీకే ఎక్కువ వస్తుంది అదృష్టవశాత్తు. అమ్మ నీకేం తక్కువ చేసిందిరా? "అదంతా నా కనవసరం నన్ను చదివించలేదు కనుక నేనివ్వను' అన్నాడు చిన్న కొడుకు శంకరం.

శాంతమ్మ ఒక్క క్షణం సంభ్రమించిపో

యింది. తనబిడ్డలు మాణిక్యాలు. రత్నాలు. అనుకొంది. కన్నతల్లిని పువ్వుల్లో పెట్టి పూజిస్తారనుకొంది. కానీ, ఈనాడు ఇలా కోర్టులోని ముద్దాయిని ప్రశ్నిస్తున్నట్లు నిల బెట్టినిలదీసిఅడుగుతుంటే శాంతమ్మ క్రుంగి పోయింది. ఇరవై సంవత్సరాలుకష్టపడిపెంచి పెదచేస్తే ఇదా ఫలితం వెనుకటి ఆచారం మెరనిపించింది. భర్త చనిపోతూనే భర్త తోపాటు భార్య సహగమనం చేసేది. అదే భర్త గతించిన స్త్రీకి చల్లని నీడ. భర్త గతించిన తరువాత ఆడది బ్రతికిన శవం. బ్రతికి వున్నప్పుడే నిలబెట్టి బాధ అనే కట్టె లను పేర్చి సూటిపోటిమాటలనేఅగిపుల్లతో ఆమెను కొద్దికొద్దిగా కాల్చేస్తుంటారు. బ్రతికి సన్ని రోజులు ఇలా కొద్దికొద్దిగా చనిపోయేకన్నా భర్తతోపాటు మరణం ఎంత హాయిగా వుంటుంది, భర్త చనిపోతే ఇటు బంధువులు. అటు ఆత్మీయులు కడుపున పుట్టిన బిడ్డలు అంద రికీ లోకువగింపేనేమో! ఏది చేసినా తప్పే... నవ్వినా తప్పే. ఏడ్చినా తప్పే, అడిగినా తప్పే. అడగకున్నా తప్పే. విధవ బ్రతుకు పద్మవ్యూహంలాంటిదే. ఆనాడు ఆఫీసుకు వెళ్ళిన భర్త తిరిగి బండిలో శవరూపంలో ఇంట్లోకి వచ్చారు. ఆఖరివాడు మూడు నెల్ల పసిగుడ్డు. సంభవించిపోయింది. నెలకు వెయ్యి రూపాయిలు తెచ్చే సంపాదనాపరుడు శాశ్వతంగా వెళ్ళిపోయారు. ఇంతమందిని ఎలా పోషించాలా అని, దిగ్భ్రాంతి చెంది అలా శవం ముందు కూలబడితే. ఆనాడు లోకం తన్నేమన్నది! "బాగా ఆస్తి వుంచాడన్లే వుంది. అందుకే పోతే పోయా డని ఏడుపు మాని మౌనంగా కూర్చుంది!" ఎంత కఠినంగా ఆడిపోసుకున్నారు? ఎంత నిర్దయులు. ఎంతటికఠిన శిలాహృదయులు అలాంటి మాటలు అనగలిగారు? దేవుడా నోటికి ఏది వస్తే అదే పలికేస్తుంటారు అను కొంది.

తన భర్తను తానెంతగా ప్రేమించిందో ఏడుపురూపంతో అందరి ఎదుట తాను ప్రదర్శించాలా? తాళి కట్టిన నాటినుంచి తాళి తెంచే రోజువరకూ తమ ఇద్దరి మధ్య ఒక్క నాడు కాదు ఒక్క నిముషం కూడా కలతలు గాని కన్నీళ్ళుగాని రాలేదు. ఒక్క నాడూ వారు తనని పల్లెత్తు మాట అనలేదు. తాను కూడా వారి మాటను ఎన్నడూ కాదనలేదు. అంతటి ప్రేమమూర్తి తనని ఏడిలి వెళ్ళిపోతున్నారంటే రకం గడ్డ కట్టుకుపోయింది. శిలాప్రతి మలా దిగ్భ్రాంతిలో వున్న తన్ని చూసి పై మాటలు అన్నారు. ఇంకా ఎన్నెన్నో మాటలు అన్నారు. అన్నిటిని సహించింది.

ఎలాగో అష్టకష్టాలుపడి పిల్లల్ని పెద్దచేసి విద్యాబుద్ధులు చెప్పించింది. ఈనాడు కడు పున పుట్టిన కొడుకు నిలదీసి అడుగు తున్నాడు అందరిని చదివించి నన్నెందుకు చదివించలేదని?

అవును చదివించలేకపోయింది శంక రాన్ని.

ఎందుకూ ... శంకరం ఇంటర్మీడి యట్ ప్యాసు అయ్యే నాటికి వున్నపొలం. నగనట్రా అంతా హరించుకొనిపోయింది. పెద్దవాడు. రెండవవాడు మాత్రం సంపా దిస్తున్నారు. మూడవవాడు నాలుగోవాడు, ఆనర్స్ చదువుతున్నారు. ఇల్లు గడవాలి. ఫీజులు కట్టాలి. పెదమ్మాయి పురిటికి వస్తోంది. ఇన్ని కారణాలవల్ల శంకరాన్ని కోర్సులో చేర్పించలేక, బి. ఏ. లో చేర్పిం చింది. శంకరం బి. ఏ. లో చేరే రోజు, శాంతమ్మ శంకరాన్ని అక్కున చేర్చుకుని కన్నీళ్లు కార్చింది. "నాయనా శంకరం. అందరిలా పన్ను చదివించలేనని నాకు చాలా బాధగావుంది" అని అంటే ఆ నాడు శంకరం ఏం అన్నాడు?

అమ్మా నీ ఆశీర్వాద బలం వుంటే ఈ చదువుతోనే మంచి వుద్యోగం సంపాదిస్తా నమ్మా. నీవు పడ్డ కష్టాలు. అన్నయ్యలకు తెలియవులే. దూరంగా వుండి పై వూరో చదువుకున్నారు. కాని నాకు బాగా తెలు సమ్మా. నీవు ఈ సంసారం కోసం ఎంత తాపత్రయపడ్డావో, బి.ఏ.లో చేరడం నాకూ చాలా సంతోషంగా వుందమ్మా. వున్న వూళ్ళోనే నీ దగ్గర వుంటూ చదవడం నా కెంతో తృప్తిగా ఉందమ్మా. నీవేం విచా రించకు" అని శంకరం ఆనాడు తన్ని ఓదా ర్చాడు. కానీ శంకరం ఈనాడు ఇలాఅడుగు తున్నాడంటే తానే నమ్మలేక పోతోంది.

ఆనాటి నుంచి ఈనాటి వరకూ, ఋతు ధర్మాలు మారలేదు. నింగీ నేలా మారలేదు. సూర్య చంద్రులు మారలేదు. పగలు రాత్రి మారలేదు అన్నీ యధాప్రకారంగా ఒకే విధంగా, తమ ధర్మాన్ని నిర్వర్తిస్తున్నాయి. కానీ మనిషి మనసు మాత్రం క్షణక్షణం మారిపోతోంది. నిన్న అన్న మాటకు విలువ. నేడు లేదు.

నరం లేనిది స్థిరం లేనిది నరుడి నాలుకే జీవా అన్నారు పెద్దలు. అది ముమ్మాటికీ నిజం అనుకొంది.

ఆనాడు శంకరం అన్నట్లుగానే బి. ఏ. చదివి స్టేట్ బ్యాంక్‌లో ఉద్యోగానికి చేరాడు. ప్రస్తుతం బ్యాంక్ ఏజెంటుగా వుండి వంద లకు వందలు గడిస్తున్నాడు.


శాంతమ్మ ఏం మాట్లాడలేక వంటగది లోకి వెళ్ళిపోయింది. పెద్దకోడలు శారద అందరికీ అన్నం వడ్డించి మజిగ పోసింది. భోజనాలు ముగించుకొని లేచారు.

"అమ్మాయ్ శారదా నాకు ఆకలిగాలేదు నీవు భోంచేయి" అంటూ వంటగది నుంచి ఇవతలకు వచ్చేసింది. వసారాలో చాప పరుచుకొని పడుకోబోయింది. ప్రక్క గది నుంచి రామం కూతురు శాంతమ్మ దగ్గరకు వచ్చింది.

"నాన్నమ్మా ... నాన్నమ్మా" మరే నాన్న, బాబాయ్ పిలుస్తున్నారు అంది. వస్తు న్నానమ్మా ....పద అంటూ లేచింది. ప్రక్క గదిలో అందరూ కూర్చున్నారు.

"అమ్మా రాజా ఈ సాయంత్రం వూరెళ్ళిపోతున్నాడు. ఏదో ఒకటి ఇంటిని గురించి చెబితే ఒక రోజు సెలవు తీసుకొని మన ఇల్లు వున్న గోపాలపురం వెళ్ళి మాట్లాడి వస్తానంటున్నాడు."

"ముందుగానే చెప్పాను నాకూ కొంత డబ్బు కావాలని దానికి సమ్మతిస్తేనే. ఇల్లు

నేషనల్ పాప్యులారిటీ పోటీ ఎంట్రీ ఫీజు లేదు.

1వ బహుమతి (ఒకటి) రాజ్‌దూత్ మోటారు సైకిలు లేదా టెలివిజన్. 2వ బహుమతి : (ఒకటి) టేపు రికార్డరు లేక ఆటోమాటిక్ కెమెరా. 3వ బహుమతి : (200 లేక ఆపైన) యాషికా డీలక్స్ హై-ఫై 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ ధర రు. 270/- లో సగం ధర. ప్రతి కుటుంబమునకు జీవితకాలపు బహుమతి. నిబంధనలు : 1) 5(అయిదు) నుంచి 13(పదమూడు) వరకుగల అంకెలను నిలువుగా. అడ్డముగా. అయిమూలగా ఎటుకూడినా మొత్తం 27 (ఇరువది ఏడు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై ఖాళీ గడులను పూరిం చాలి. 2) ఒక వ్యక్తి ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 3) మూడవ బహుమతిని పొందిన వారు పోస్టేజీ. ప్యాకింగ్ వగైరా చెల్లించాలి. 4) ఎక్స్‌ప్రెస్ ఫలితములకొరకు 45 పై పల పోస్టల స్టాంపులు పంపాలి. 5) అన్ని వివాదములు అలీఘర్ సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కరించబడును.

ఆఖరి క్లోజింగ్ తేదీ 24-8-75 ఫలితం తేదీ : 26-8-75

ATLAS ENTERPRISES (AJW-27) P. B. 95, ALIGARH-9.

అమ్మే ప్రయత్నం చేయండి" అంది శాంతమ్మ.

రాజా రెచ్చిపోయాడు. "నీకు ఈ మధ్య డబ్బు పిచ్చి బాగా పట్టింది. కన్న బిడ్డలన్న మమకారం కూడా నీకు లేకపోయింది. ఈ ఐదు వేలతోనే నీ జీవితమంతా వెళ్ళిపోయే టట్లు మాట్లాడుతున్నావు" కాస్త గట్టిగానే అన్నాడు.

శాంతమ్మ కళ్ళల్లో నీళ్లు కాదు కార్చింది. రక్తం ..."కావచ్చు" గబగబలేచి తన గది లోకి వెళ్ళింది. తన బట్టల పెట్టె తీసుకొని వచ్చి అందరి ముందర పెట్టింది.

అసలు అమ్మ గదినుంచి ఎందుకు వెళ్ళిందో తెలియని కొడుకులు పెట్టెను తెచ్చిన శాంతమ్మను చూసి మరీ తెల్ల బోయారు.

అమ్మకేం పిచ్చి పట్టలేదుకదా? ....అను కున్నారు.

శాంతమ్మ పెట్టెను తెరిచింది అందులో ఆమె కట్టుకునే నాలుగు ఐదు చీరలు బయట పడేసింది.

"మీరందరూ బాగా చూడండి. ఈ చీరల్లో ఏ ఒక్క చీరయినా మీలో ఒక్క రన్నా తీసి ఇచ్చినారేమో.చూడండి.

బాగా చూడండి ఇందులో ఏ ఒక్కటీ నా కొడుకు తీసి ఇచ్చాడని చెప్పుకొనే చీర ఒక్కటీ లేదురా. కష్టపడి మిమ్మల్ని పంచ ప్రాణాలుగా పెంచానురా. మగరాయుడిలా ఆ సి విషయంలో అప్పుల విషయంలో తిరి గాను ఇంటికి ఆడ మగ నేనె పడరానిపాట్లు పడి మిమ్మల్ని చదివించానురా. మీరంతా ఉద్యోగంలో చేరి ఎన్ని సంవత్సరాలయింది. ఒక్క కొడుకైనా ...."అమ్మా ....ఇదమ్మ నీ కోసం ఈ చీర తెచ్చాను" అని ఒక్కడు.... ఒక్క చీర ఈ నాటికి కొని ఇచ్చిన పాపానికి పోలేదురా మీ నాన్నగారు పోయిన నాటి నుంచి ఈ నాటి వరకూ ఆయన డబ్బుతోనే తింటున్నాను, కట్టు కొంటున్నానురా.




నా కష్టానికి ఫలితం ఒక్క మంచిమాట ఒక్క కొడుకు నుంచైనా వింటానను కొన్నాను ... "అమ్మా మా కోసం ఎన్ని కష్టాలు పడ్డావమ్మా.... నీ ఋణం ఎలా తీర్చుకోము? అంటారని ఎదురుచూశాను. కా...ని ఇలా మీ ముందు దోషిలా నిల బడతానని యాచకురాలిగా నిలుస్తానని కలలో నైనా తలంచలేదురా...ఎందుకు చదివించ లేదని ఒకడు, డబ్బు నీకెందుకమ్మాఅని మరొకడు ఈనాడు అడుగుతున్నారు. మరి కొద్దిరోజులు పోతే, నా ముద్దుల కొడుకు అడుగుతాడు నీవింకా ఎన్నిరోజులుబ్రతుకు తావని? మరో కొడుకు అడగవచ్చు ఇంకా నీవెందుకు బ్రతకాలని?"

"రాజా! నేను డబ్బు అడిగింది ఇందు కేరా.... నా అవసరాలకు మీలో ఒక్కరూ ఆదుకోలేరు. అది నేను బాగా తెలుసు కున్నాను. శాంతమ్మ కంఠం రుద్ధమయింది. ఇంకా... ఈ మొండి బ్రతుకు ఎన్నాళ్ళు ఎన్నాళ్ళు బ్రతకాలో నాకే తెలియదు" అంటూ తన పెట్టెలో అడుగున దాచిన ఇంటి పత్రాలు తీసింది.

దాన్ని ఒక్కసారి మనసుతీరా చేతిలోకి తీసుకొంది. ఆ పత్రాలమీద ఆమె భర్త కనిపించినటయింది. 'ఏమండీ ఈ ఇంటి కోసం మీరూ, నేనూ ఎంతో కష్టపడ్డాము.

ఆనాడు....మీ నాన్నగారు స్కూలు కట్టించడానికి డబ్బు చాలకపోతే ఈ ఇంటి మీద పదివేలు అప్పుచేస్తే హఠాత్తుగా మామగారు మరణిస్తే మీరూ నేనూ చేరి ఎన్ని కష్టాలో భరించి ఈ ఇల్లు నిలుపు కొన్నాము. మీరు అప్పుడప్పుడూ నాతో అనే వారు- శాంతీ మన పిల్లలు పెద్దయితే. ఈ ఇంటిని ఇంకా బాగా కట్టించాలె తండ్రిపేరు [illegible] ఎన్నోకలలుకన్నారు.ఆఇంటికోసంమీరు ఓ పది సంవత్సరాలు కష్టపడ్డారు. ఆ తరువాత ఈ పిల్లల కోసం ఇరవై సంవత్స రాలు కష్టపడ్డాను. ఫలితం ఏమిటో.... పత్రాల మీద సంతకం చెయ్యడానికేనా" అనుకుంది. పత్రాల మీద కన్నీటి చుక్కలు టపటప రాలాయి. "ఇదిగో .... పత్రాలు ఇప్పుడు సంతకం చెయ్యమన్నా చేసాను. నాకు ఆ.... అయిదువేలు కూడా ఇవ్వకండి నాకు అక్కర్లేదు. ఎవ్వరూ నాకేమీ తేవద్దు. అదృష్టవంతురాలినే. అయితే ఈ ఐదు చీరలు చిరిగే లోపల నేను శాశ్వ తంగా వెళ్ళిపోతాను. భగవంతుడు ఆ మాత్రం దయ చూపిస్తాడని నాకు నమ్మకం వుంది."

తల్లి మాటలకు కొడుకులందరూ నిశ్శేషులయ్యారేకాని మరేమీ అనలేదు. శాంతమ్మ ఆ గదినుంచిలేచివెళ్ళిపోయింది. ★